## ప్రజల జేబులకు చిల్లు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఫైర్.




**తెలుగు జ్యోతి న్యూస్ మే 30 సంగారెడ్డి ప్రతినిధి.** పెట్రోల్ ,డీజిల్ ధరల పెంపుపై మండిపడ్డ సంగారెడ్డి శాసనసభ్యులు చింతా ప్రభాకర్, బిజెపి కాంగ్రెస్ తీరుపై తీవ్ర విమర్శలు చేసిన చింతా ప్రభాకర్, డీజిల్ ,పెట్రోల్ ధరలు నాలుగు రాష్ట్రాల ఎన్నికలకు ముందు తగ్గించినట్టే చేసి నాలుగు రాష్ట్రాల ఎన్నికలు అయిపోగానే డీజిల్, పెట్రోల్ ధరలు పెంచి రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు పేద మధ్యతరగతి ప్రజల నడ్డి విరారని, మోయలేని భారం మోపాలని, పెట్రోల్ ,డీజిల్ ధరలు పెంచడం వల్ల నిత్యవసర సరుకుల ధరలపై భారం పడుతుందని, పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని, లేనిపక్షంలో బి ఆర్ఎస్ పార్టీ ప్రజల తరఫున పేద మధ్య తరగతి ప్రజల తరుపున ఉద్యమాలు ఉధృతం చేస్తామన్నారు. అవసరాన్ని బట్టి ఓడ మల్లన్న ఒడ్డు దాటాక దాటినాక బోడ మల్లన్న అన్న చందంగా కాంగ్రెస్ బిజెపి పార్టీల తీరు ఉందని తీవ్రంగా విమర్శించారు. కాంగ్రెస్ బిజెపి లు కుమ్మక్కై ప్రజలపై మోయలేని భారం మోపుతున్నాయన్నారు. కాంగ్రెస్ బిజెపిలో ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటా నాటకాలు ఆడుతున్నారన్నారు. ఇప్పటికైనా మొండివైఖరీ వీడనాడి పెంచిన డీజిల్, పెట్రోల్ ధరను తగ్గించాలని మరోసారి డిమాండ్ చేశారు.

## ఘనంగా ఎమ్మెల్యే అరెకేపూడి గాంధీ శ్యామలా దేవి దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలు..



**తెలుగుజ్యోతి, శేరిలింగంపల్లి మే 30:** శేరిలింగంపల్లి ప్రజల ప్రియతమ నాయకులు,నిత్య కృషీవలుడు, పేదల పెన్నిధి, ప్రజా నాయకులు శేరిలింగంపల్లి ఎం ఎల్ ఏ, పి ఏ సి ఛైర్మెన్ అరెకపూడి గాంధీ శ్యామలా దేవి దంపతుల కి పెళ్లి రోజు శు భాకాంక్షలు తెలియచేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ రమాదేవి దంపతులు తొలుత వారిని శాలువా లతో సత్కరించి పూల బోకెను అందించారు. వారితో పాటు భాషా , వెంకట్రావు , చక్రపాణి లు పాల్గొని పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలిపారు. శేరిలింగంపల్లి ఎం ఎల్ఏ, పి ఏ సి ఛైర్మెన్ అరెకపూడి గాంధీ శ్యామలాదేవి ఆదర్శ దంపతులు నిండు నూరేళ్ళు సంతోషంగా ఆయురారోగ్య అష్ట ఐశ్వర్యాలతో, చిరునవ్వులతో సంతోషంగా జీవించాలని మనస్ఫూర్తి గా అ దేవ దేవుడు ని కోరుకుంటున్నట్లు డి ఎస్ ఆర్ కె ప్రసాద్ రమాదేవి దంపతులు లు తెలిపారు.

## చందానగర్‌లో యువకుడు గల్లంతు పోలీసుల సహాయం కోరుతున్న కుటుంబం

ఇంటి నుంచి డబ్బుతో వెళ్లి తిరిగి రాని

షైబాజ్ అలీ... సమాచారం ఉన్నవారు తెలియజేయాలి



**తెలుగుజ్యోతి శేరిలింగపల్లి మే 30:** చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక యువకుడు గల్లంతైన ఘటన ఆందోళన కలిగిస్తోంది. వెంకుంట ప్రాంతానికి చెందిన ము.ద్. షైబాజ్ అలీ (23) అనే యువకుడు ఈ నెల 9వ తేదీ సాయంత్రం సుమారు 6 గంటల సమయంలో ఇంటి నుంచి ఎవరికి తెలియజేయకుండా బయటకు వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యుల సమాచారం మేరకు, ఇంట్లోని అల్మిరా నుండి రూ. 20,000/- తీసుకుని వెళ్లిన అతను అప్పటి నుండి కనిపించడం లేదు. కుటుంబ సభ్యులు చుట్టుపక్కల ప్రాంతాల్లో, స్నేహితుల వద్ద వెతికినా అతని ఆచూకీ తెలియకపోవడంతో చందనగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. గల్లంతైన షైబాజ్ అలీ ఎత్తు సుమారు 5 అడుగులు, గుండ్రని ముఖం, నల్ల వర్ణం కలిగి ఉన్నాడు. ఇంటి నుండి బయటకు వెళ్లినప్పుడు నల్ల రంగు దుస్తులు ధరించి ఉన్నాడు. ఈ యువకుడి గురించి ఎవరైనా సమాచారం అందించినట్లయితే వెంటనే చందానగర్ పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

**ఫోన్ నంబర్లు :**
9059184596
8008029073

## పెళ్లిరోజు వేడుకల్లో మాజీ వార్డు సభ్యురాలు రజిని వెంకటేష్

ముదిరాజ్ దంపతులకు సన్మానించిన తాజా మాజీ కౌన్సిలర్ మాదారం నరసింహ గౌడ్



**తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి మే30** కొత్తూరు మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన మాజీ వార్డు సభ్యురాలు రజిని వెంకటేష్ ముదిరాజ్ దంపతుల పెళ్లిరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ మాదారం అనురాధ కృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో దంపతులకు పూలమాలలు, శాలువాలతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, రజిని వెంకటేష్ ముదిరాజ్ దంపతులు సమాజ సేవలో చురుకుగా పాల్గొంటూ ప్రజల ఆదరణ పొందారని పేర్కొన్నారు. వారి దాంపత్య జీవితం ఆనందంగా, ఆయురారోగ్యాలతో కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్ మాదారం నరసింహ గౌడ్, తాజా మాజీ కౌన్సిలర్ సోమ్లా నాయక్, కౌన్సిలర్ అనిత శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు మొర జనార్దన్ రెడ్డి, పేపర్ యాదయ్య గౌడ్, మాదారం పరంధాములు గౌడ్, కొండారెడ్డి విష్ణుమూర్తి, వీరమోని శ్రీను, ఎలక్ట్రిషన్ బాలు గౌడ్ తదితరులు పాల్గొని దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.


## మీనాక్షి నటరాజంతో భేటీ పై క్లారిటీ ఇచ్చిన టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి




**తెలుగు జ్యోతి న్యూస్ మే 30 సంగారెడ్డి ప్రతినిధి.** దాదాపు 6 ,7 నెలల తర్వాత ఏఐసీసీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ ను కలిశాను అని జగ్గారెడ్డి తెలియజేశారు. నేను స్వయంగా ఫోన్ చేసి అపాయింట్మెంట్ కోరగా ఆమె సమయం ఇచ్చారు. దాదాపు పది నిమిషాల పాటు మాత్రమే భేటీ జరిగిందని జగ్గారెడ్డి తెలియజేశారు. ఈ సమావేశానికి ఎలాంటి రాజకీయ ప్రాధాన్యత లేదని స్పష్టం చేస్తున్నాను అన్నారు. మీడియాలో వస్తున్న ఊహాగానాలకు ఎలాంటి ఆధారం లేదన్నారు. ఏదైనా నిర్ణయం తీసుకోవడం కోసం లేదా ఫిర్యాదు చేయడం కోసం నేను వెళ్లలేదు అన్నారు. గ్రామస్థాయి నుంచి హైదరాబాద్ వరకు పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరిని ఒక టీం గా సమన్వయం చేయాల్సిన అవసరం ఉందని జగ్గారెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన రెండున్నర ఏళ్లు పూర్తవుతున్న నేపథ్యంలో పార్టీని మరింత బలోపేతం చేయాలని చర్చించామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు చేపడుతున్న కార్యక్రమాలకు అదనపు బలం చేకూర్చేలా పని చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. రాబోయే ఆరు నెలల నుంచి ఏడాదికాలం పార్టీకి అత్యంత కీలకమని చెప్పాను అన్నారు. ఎందుకలా సంవత్సరం సమీపి స్తున్నందున ఇప్పటి నుంచే మరింత అప్రమ త్తంగా ఉండాలని జగ్గారెడ్డి సూచించారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఎవరైనా పార్టీ వ్యవస్థలో మిస్సయి ఉంటే వారిని గుర్తించి కలుపు కోవాలని కోరారు. చాలా మందికి పదవులు వచ్చి నప్పటికీ కొందరు కార్య కర్తలు, నాయకులు ఇంకా గుర్తింపు కోసం ఎదురు చూస్తున్నాను అని చెప్పాను అన్నారు. కార్పొరేషన్ చైర్మన్ పదవులు, ఇతర నామినేటెడ్ పోస్టు ఇచ్చిన తర్వాత కూడా కొందరు పార్టీ కార్యకర్తలు వ్యవస్థకు దూరంగా ఉన్నారని ప్రస్తావించాను అని తెలియజేశారు. నేను వ్యక్తులపై ఫిర్యాదు చేసే అలవాటు లేని వ్యక్తిని అన్నారు. ఎవరి పైన వ్యక్తిగతంగా ఫిర్యాదు చేయలేదు అని తెలియజేశారు. ఇది పూర్తిగా సాధారణ పార్టీ వ్యవహారాలపై జరిగిన చర్చ మాత్రమే కాంగ్రెస్ విభేదాలు, చర్చలు మాత్రమే విన్న అభిప్రాయాలు అవకాశం ఇవ్వడమేనని వివరించాను అన్నారు. కాంగ్రెస్ లో అభిప్రాయ బేధాలు ఉండడం అసాధారణం కాదని వాటిని అతిగా అర్థం చేసుకోవద్దని మీడియా కోసం సృష్టించాను అన్నారు. నా భేటీపై అనవసర రాజకీయాలు అర్థాలు తీయవద్దు అని జగన్ అని తెలియజేశారు

## అనారోగ్య బాధితుడికి రూ.75 వేల వైద్య సహాయం

## ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి చొరవతో LOC మంజూరు




**షాద్‌నగర్ ప్రతినిధి మే30** ఫరూక్‌నగర్ మండలంలోని మొగిలిగిద్ద గ్రామానికి చెందిన మహమ్మద్ సలీంకు అత్యవసర వైద్య చికిత్స కోసం రూ. 75 వేల విలువైన లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్ఓసి) మంజూరైంది. అనారోగ్యంతో బాధపడుతున్న సలీం వైద్య సహాయం కోసం ఎమ్మెల్సీ నవీన్ రెడ్డిని ఆశ్రయించగా, ఆయన వెంటనే స్పందించి మెరుగైన చికిత్స అందుకు నేందుకు LOC మంజూరు చేయిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కార్యా లయంలో నిర్వహించిన కార్య క్రమంలో మంజూరైన ఎల్ఓసిను బీఆర్ఎస్ నాయ కులు లబ్ధిదారునికి అందజేశారు. ప్రజల ఆరోగ్య సమస్యల పరిష్కారానికి తమ వంతు సహకారం అందించడంలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ఎల్లప్పుడూ ముందుం టారని నాయకులు పేర్కొ న్నారు. కార్య క్రమంలో షాద్‌నగర్ పట్టణ కౌన్సిలర్ గౌస్ జానీ, మొగిలిగిద్ద మాజీ ఎంపీటీసీ రాధాకృష్ణ, బీఆర్ఎస్ యువ నాయకులు హనుమారి రాజు, బాబా, యండి సమీర్, సుఫాన్ తదిత రులు పాల్గొ న్నారు.అవసరంలో అండగా నిలిచిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి,అత్యవసర సమయంలో వైద్య సహాయం అందిం చడం ద్వారా మహమ్మద్ సలీం కుటుం బానికి ఊరటనిచ్చారని స్థానికులు అభినం దించారు. LOC మంజూ రుతో చికిత్స ఖర్చుల భారం కొంత మేర తగ్గిందని కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.

# సిద్దాపూర్ డంపింగ్ యార్డుకు వ్యతిరేకంగా అఖిలపక్ష ఐక్యత

**'కచరాకో రోకో.. గావోంకో బచావో' నినాదంతో జేఏసీ ఏర్పాటు**

కొత్తూరు, మండలంలోని సిద్దాపూర్‌లో ప్రతిపాదిత డంపింగ్ యార్డు ఏర్పాటుకు వ్యతిరేకంగా అఖిలపక్ష నేతలు, ప్రజాసంఘాల ప్రతినిధులు ఐక్యంగా పోరాటానికి సిద్ధమయ్యారు. శనివారం జహంగీర్ పీర్ దర్గాలో నిర్వహించిన సమావేశంలో కాంగ్రెస్, బీజేపీ, సీపీఎం, సీపీఐ, ఎమ్మార్పీఎస్, ఎల్‌హెచ్‌పీఎస్‌తో పాటు పలు ప్రజాసంఘాల నాయకులు పాల్గొని "కచరాకో రోకో.. గావోంకో బచావో" నినాదంతో ఉద్యమ కార్యాచరణను ప్రకటించారు. రాజకీయాలకు అతీతంగా గ్రామాల భవిష్యత్తు, ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ కోసం అందరూ ఒకే వేదికపైకి రావడం విశేషంగా నిలిచింది. డంపింగ్ యార్డు ఏర్పాటును అడ్డుకునేందుకు అవసరమైతే ఎక్కడికైనా వెళ్లి పోరాడేందుకు సిద్ధమని నేతలు ప్రకటించారు. సిద్దాపూర్‌తో పాటు పరిసర గ్రామాల ప్రజలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. డంపింగ్ యార్డు ప్రమాదకరం: నేతలు సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడుతూ డంపింగ్ యార్డు వల్ల కాలుష్యం పెరిగి భూములు నిరుపయోగంగా మారే ప్రమాదం ఉందన్నారు. ప్రజల ఆరోగ్యం దెబ్బతినడమే కాకుండా భవిష్యత్ తరాలకు తీవ్ర ముప్పు వాటిల్లుతుందని హెచ్చరించారు. జహంగీర్ పీర్ దర్గా సమీపంలో డంపింగ్ యార్డు ఏర్పాటు చేస్తే భక్తుల రాక తగ్గి దర్గాపై ఆధారపడిన కుటుంబాల జీవనోపాధిపై ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. బీజేపీ రాష్ట్ర నేత అందే బాబయ్య మాట్లాడుతూ ప్రజలకు నష్టం కలిగించే ప్రాజెక్టులను అడ్డుకుంటామని, ఈ పోరాటంలో ప్రజలతో కలిసి ఉంటామని స్పష్టం చేశారు. బీజేపీ నేత పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఇది రాజకీయ పోరాటం కాదని, ప్రజా ఉద్యమమని పేర్కొన్నారు. కాంగ్రెస్ సీనియర్ నేత మామిడి శ్యాంసుందర్ రెడ్డి, సీపీఎం నేత రాజు, ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర కార్యదర్శి రాజేష్ నాయక్, సీపీఐ నేత ఎండీ షకీల్ తదితరులు డంపింగ్ యార్డు వల్ల కలిగే నష్టాలను వివరించారు.

75 మంది సభ్యులతో జేఏసీ ఏర్పాటు భవిష్యత్ ఉద్యమాలకు నాయకత్వం వహించేందుకు 75 మంది సభ్యులతో ఐక్య కార్యాచరణ సమితి (జేఏసీ)ను ఏర్పాటు చేశారు. జేఏసీ చైర్మన్‌గా అంబటి ప్రభాకర్ ముదిరాజ్, ట్రెజరర్‌గా ఎల్లారం శేఖర్ రెడ్డి, కన్వీనర్లుగా గన్నేజు శ్రీధర్ చారి, సయ్యద్ సిరాజ్, బీస సాయిబాబా ఎంపికయ్యారు. కో-కన్వీనర్లు, జనరల్ సెక్రటరీలు, లీగల్ అడ్వైజర్‌తో పాటు పలువురిని వివిధ బాధ్యతలకు నియమించారు. గ్రామాల రక్షణే లక్ష్యం డంపింగ్ యార్డు ప్రతిపాదనను వెనక్కి తీసుకునే వరకు ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని అఖిలపక్ష నేతలు స్పష్టం చేశారు. ప్రజల ఆరోగ్యం, పర్యావరణం, గ్రామాల భవిష్యత్తు పరిరక్షణే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఉద్యమంలో అన్ని వర్గాల ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.



# మియాపూర్--ఆల్విన్ కాలనీ కారిడార్‌కు మెగా బూస్ట్







**-- రూ. 530 కోట్లతో 6 లేన్ ఫ్లైఓవర్, డబుల్ అండర్‌పాసులు**

**1790 మీటర్ల ఫ్లైఓవర్‌తో పాటు హఫీజ్‌పేట్--మియాపూర్,**

**బాచుపల్లి--ఆల్విన్ మార్గాల్లో అండర్‌పాసులు...**

**ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా అడుగు**

**తెలుగుజ్యోతి శేరిలింగంపల్లి మే 30:** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని అత్యంత రద్దీ ప్రాంతాల్లో ఒకటైన మియాపూర్ చౌరస్తా నుంచి ఆల్విన్ కాలనీ చౌరస్తా వరకు భారీ మౌలిక వసతుల అభివృద్ధి పనులకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధమైంది. సుమారు రూ. 530 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టబోయే ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌లో భాగంగా 1790 మీటర్ల పొడవు, 24 మీటర్ల వెడల్పుతో 6 లేన్ బై-డైరెక్షనల్ ఫ్లైఓవర్ నిర్మాణం చేపట్టనున్నారు. ఈ ప్రాజెక్ట్ పనులను పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ, మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ మరియు హెచ్ ఐ సి టి ఐ ప్రాజెక్ట్స్ ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి ప్రత్యక్షంగా పరిశీలించారు. ప్రాజెక్ట్ శంకుస్థాపనకు సంబంధించిన స్థలాన్ని కూడా సందర్శించి పనుల పురోగతిపై చర్చించారు. ఈ భారీ ప్రాజెక్ట్‌లో భాగంగా ఫ్లైఓవర్‌తో పాటు ట్రాఫిక్ ప్రవాహాన్ని మరింత సులభతరం చేయడానికి రెండు ప్రధాన అండర్‌పాసులు కూడా నిర్మించనున్నారు. హఫీజ్‌పేట్ నుంచి మియాపూర్ వరకు 3 లేన్ యూని-డైరెక్షనల్ అండర్‌పాస్, అలాగే బాచుపల్లి నుంచి ఆల్విన్ చౌరస్తా వరకు మరో 3 లేన్ అండర్‌పాస్ నిర్మించబడుతుంది. ఈ నిర్మాణాలు పూర్తయితే ట్రాఫిక్‌ను వివిధ దిశల్లో విభజించడం ద్వారా రద్దీని గణనీయంగా తగ్గించే అవకాశం ఉంది. ఈ సందర్భంగా పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ, ఈ ప్రాజెక్ట్‌ను త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. మియాపూర్, హఫీజ్‌పేట్, చందానగర్, బాచుపల్లి వంటి వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలు తీవ్రమైన స్థాయికి చేరుకున్నాయని, వాటిని పరిష్కరించేందుకు ఈ ఫ్లైఓవర్ కీలకంగా మారుతుందని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్ట్ పూర్తయిన తరువాత ప్రయాణ సమయం గణనీయంగా తగ్గుతుందని, వాహనదారులకు ఇంధన పొదుపు కలుగుతుందని, అలాగే కాలుష్యం కూడా తగ్గుతుందని వివరించారు. రోజూ వేలాది వాహనాలు రాకపోకలు చేసే ఈ మార్గంలో ట్రాఫిక్ కష్టాలు ఇకపై పెద్దగా ఉండవని విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రజల సౌకర్యం కోసం ప్రభుత్వం కోట్ల రూపాయల వ్యయంతో చేపడుతున్న ఈ ప్రాజెక్ట్ నగర అభివృద్ధికి దోహదం చేయడమే కాకుండా, స్థానిక ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో కూడా కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. నాణ్యత ప్రమాణాలను కచ్చితంగా పాటిస్తూ, అన్ని ఆధునిక సదుపాయాలతో ఈ ఫ్లైఓవర్ నిర్మాణాన్ని వేగంగా పూర్తి చేసి త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ట్రాఫిక్ రహిత సమాజం లక్ష్యంగా నగర మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దూరదృష్టి, ప్రణాళికల మేరకు ఈ ప్రాజెక్ట్ రూపుదిద్దుకుందని పేర్కొన్నారు. ఐటీ రంగం వేగంగా అభివృద్ధి చెందుతున్న శేరిలింగంపల్లి నియోజకవర్గంలో జనాభా పెరుగుదలతో ట్రాఫిక్ ఒత్తిడి కూడా అధికమవుతున్న నేపథ్యంలో హెచ్ ఐ సి టి ఐ ప్రాజెక్ట్ ద్వారా దీర్ఘకాలిక పరిష్కారం అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ఈ పరిశీలన కార్యక్రమంలో హెచ్ ఐ సి టి ఐ ప్రాజెక్ట్స్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు డి ఈ వరుణ్, ఏ ఈ శ్రీనాథ్, టౌన్ ప్లానింగ్ విభాగం టి పి ఎస్ రమేష్, స్థానిక నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, బాలింగ్ గౌతమ్ గౌడ్, విగ్నేశ్వర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, కిషన్ రావు, దామోదర్ రెడ్డి మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు. ఈ భారీ ఫ్లైఓవర్ ప్రాజెక్ట్ అమలు ద్వారా మియాపూర్ ప్రాంతం నగర రవాణా వ్యవస్థలో కీలక కేంద్రంగా మారనుండగా, ప్రజలకు సౌకర్యవంతమైన, వేగవంతమైన ప్రయాణ అనుభవం అందుబాటులోకి రానుంది.

# శేరిలింగంపల్లి జోన్‌లో అభివృద్ధి పనులపై కఠిన సమీక్ష








**ఆలస్యాలకు చెక్... గడువులోపు పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం**

**తెలుగుజ్యోతి శేరిలిగంపల్లి మే 30:** శేరిలింగంపల్లి జోన్‌లో కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై జోనల్ కమిషనర్ నారాయన్ అమిత్ ఐఏఎస్ సమగ్ర సమీక్ష నిర్వహించారు. జోన్ పరిధిలోని ఇంజినీరింగ్ అధికారులతో సమావేశమై వివిధ సర్కిళ్లు, వార్డుల్లో జరుగుతున్న పనుల స్థితిని వివరంగా పరిశీలించారు. రోడ్ల నిర్మాణం, పాత రోడ్ల మరమ్మతులు, బీటీ రోడ్ల పునరుద్ధరణ పనులపై అధికారులు నివేదికలు సమర్పించారు. కొన్ని ప్రాంతాల్లో పనులు ఆలస్యంగా సాగుతున్నట్లు గుర్తించిన కమిషనర్, వెంటనే వేగం పెంచాలని సూచించారు. వర్షాకాలం దృష్ట్యా స్టార్మ్ వాటర్ డ్రైన్ పనులు, వరద నివారణ చర్యల అమలుపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. నీటి నిల్వ సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పార్కుల అభివృద్ధి, సుందరీకరణ, కొత్త పార్కుల ఏర్పాటు, వాకింగ్ ట్రాక్‌లు, పిల్లల ఆట వస్తువుల ఏర్పాటుపై కూడా సమీక్ష జరిగింది. ప్రజలకు ఉపయోగకరంగా ఉండేలా ఈ పనులను సమయానికి పూర్తి చేయాలని సూచించారు. కమ్యూనిటీ హాళ్లు, పబ్లిక్ టాయిలెట్లు, స్ట్రీట్ లైట్లు వంటి పౌర మౌలిక సదుపాయాల పనులను వేగవంతం చేయాలని చెప్పారు. పెండింగ్ పనులపై ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. పనుల్లో నాణ్యత, పారదర్శకత తప్పనిసరిగా ఉండాలని, నిర్లక్ష్యం ప్రదర్శించిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పనులను ప్రణాళికాబద్ధంగా అమలు చేయాలని సూచించారు. సమావేశంలో ఇంజినీరింగ్ అధికారులు మరియు సంబంధిత విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజల జేబులకు చిల్లు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఫైర్.




**తెలుగు జ్యోతి న్యూస్ మే 30 సంగారెడ్డి ప్రతినిధి.** పెట్రోల్ ,డీజిల్ ధరల పెంపుపై మండిపడ్డ సంగారెడ్డి శాసనసభ్యులు చింతా ప్రభాకర్, బిజెపి కాంగ్రెస్ తీరుపై తీవ్ర విమర్శలు చేసిన చింతా ప్రభాకర్, డీజిల్ ,పెట్రోల్ ధరలు నాలుగు రాష్ట్రాల ఎన్నికలకు ముందు తగ్గించినట్టే చేసి నాలుగు రాష్ట్రాల ఎన్నికలు అయిపోగానే డీజిల్, పెట్రోల్ ధరలు పెంచి రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు పేద మధ్యతరగతి ప్రజల నడ్డి విచారని, మోయలేని భారం మోపాలని, పెట్రోల్ ,డీజిల్ ధరలు పెంచడం వల్ల నిత్యవసర సరుకుల ధరలపై భారం పడుతుందని, పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని, లేనిపక్షంలో బి ఆర్ఎస్ పార్టీ ప్రజల తరఫున పేద మధ్య తరగతి ప్రజల తరుపున ఉద్యమాలు ఉధృతం చేస్తామన్నారు. అవసరాన్ని బట్టి ఓడ మల్లన్న ఒడ్డు దాటాక దాటినాక బోడ మల్లన్న అన్న చందంగా కాంగ్రెస్ బిజెపి పార్టీల తీరు ఉందని తీవ్రంగా విమర్శించారు. కాంగ్రెస్ బిజెపి లు కుమ్మక్కై ప్రజలపై మోయలేని భారం మోపుతున్నాయన్నారు. కాంగ్రెస్ బిజెపిలో ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటూ నాటకాలు ఆడుతున్నారన్నారు. ఇప్పటికైనా మొండివైఖరీ వీడనాడి పెంచిన డీజిల్, పెట్రోల్ ధరను తగ్గించాలని మరోసారి డిమాండ్ చేశారు.

## భారతీయ విజువల్ ఫోటోగ్రఫీ రంగంలో కొత్తూరు బోయ మహేష్ బాబుకు జాతీయ స్థాయి గుర్తింపు

**'ఇండియన్ ఐకాన్ ఆఫ్ విజువల్ ఫోటోగ్రఫీ--2026' అవార్డుకు ఎంపిక**




**తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి మే30** ఫ్యాషన్ ఫోటోగ్రఫీ రంగంలో తన సృజనాత్మక దృక్పథం, వినూత్న విజువల్ సృష్టులతో ప్రత్యేక గుర్తింపు పొందిన ఫోటోగ్రాఫర్ బోయ మహేష్ బాబుకు "ఇండియన్ ఐకాన్ ఆఫ్ విజువల్ ఫోటోగ్రఫీ--2026" పురస్కారం లభించింది. ప్రతిష్టాత్మక ప్రైడ్ ఇండియన్ ఐకాన్ అవార్డ్స్ సంస్థ ఈ అవార్డును ప్రకటించింది. భావోద్వేగాలను చిత్రాల్లో బంధిస్తూ, క్షణాలను చిరస్మరణీయ జ్ఞాపకాలుగా మలిచే తన అసాధారణ ప్రతిభతో మహేష్ బాబు ఈ గౌరవాన్ని అందుకున్నారు. ఫ్యాషన్ ఫోటోగ్రఫీలో ఆయన చూపిన సృజనాత్మకత, కళాత్మక నైపుణ్యం, విజువల్ ప్రెజెంటేషన్‌కు ఈ అవార్డు దక్కినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు, అభిమానులు, ఫోటోగ్రఫీ రంగానికి చెందిన వ్యక్తులు బోయ మహేష్ బాబుకు అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ పురస్కారాలు అందుకోవాలని ఆకాంక్షించారు.

## తండ్రి జ్ఞాపకార్థంగా అనాధాశ్రమంలో అన్నదానం

**అన్ని దానాల కంటే అన్నదానమే శ్రేష్ఠం**

**: వార్డు సభ్యురాలు లావణ్య కాట్నా శ్రీను**



**తెలుగు జ్యోతి న్యూస్ షాద్‌నగర్ ప్రతినిధి మే30** అన్ని దానాలలో అన్నదానం అత్యంత గొప్పదని కొత్తూరు మండల పరిధిలోని మక్తగూడ 6వ వార్డు సభ్యురాలు లావణ్య కాట్నా శ్రీను పేర్కొన్నారు. తండ్రి కాట్నా పెద్ద మల్లయ్య జ్ఞాపకార్థంగా శనివారం హైదరాబాద్‌లోని మాతృదేవోభవ అనాధాశ్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అనాధాశ్రమంలోని వృద్ధులు, నిరాశ్రయులకు భోజన వసతులు కల్పించి సేవాభావాన్ని చాటుకున్నారు. అనంతరం వార్డు సభ్యురాలు లావణ్య కాట్నా శ్రీను మాట్లాడుతూ, సమాజంలో ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. అన్నదానం ద్వారా ఆకలితో ఉన్నవారికి తృప్తిని కలిగించడం కంటే గొప్ప సేవ మరొకటి లేదని పేర్కొన్నారు. తండ్రి జ్ఞాపకార్థంగా నిర్వహించిన ఈ కార్యక్రమం తనకు ఎంతో సంతృప్తిని ఇచ్చిందని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని చెప్పారు. అనాధాశ్రమ నిర్వాహకులు, ఆశ్రమ వాసులు ఈ సేవా కార్యక్రమాన్ని అభినందిస్తూ లావణ్య కాట్నా శ్రీనుకు కృతజ్ఞతలు తెలిపారు.

